
# టెంట్ డ్రెస్

## *ఈ ట్యుటోరియల్ లో మనం టెంట్ డ్రెస్ చేయబోతున్నాం*
















**కావాల్సిన మెటీరియల్**

60" విత్ గల 3 మీటర్ల ఫ్యాబ్రిక్
మేము మెత్తని డెనిమ్ ఫ్యాబ్రిక్ ని ఎంచుకున్నాం.
టెంట్ డ్రెస్ కి కావల్సిన టెంప్లేట్ ని మీరు మా వెబ్ సైట్ www.ushasew.com నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు
చాక్ పీస్
కత్తెర
రూలర్
కొలత టేప్
బీడెడ్ పిన్నులు
ఇంకా ఫ్యాబ్రిక్ కి మ్యాచ్ అయ్యే దారాలు

ఈ వీడియోలో, టెంప్లేట్ ప్రకారం ఫ్యాబ్రిక్ ని ఎలా కట్ చేసుకోవాలని, ఫ్రంట్ అండ్ బ్యాక్ పీసెస్ ని ఎలా జాయిన్ చేసుకోవాలని, నెక్ లైన్ ఫినిషింగ్ ని, సైడ్ సీమ్స్ ఫినిషింగ్ ని, స్లీవ్ హెమ్ ని ఇంక ఫైనల్ గా బాటమ్ హెమింగ్ చేయటాన్ని నేర్చుకోబోతున్నాం.

**స్టెప్ 1 – టెంప్లేట్ మార్కింగ్ ఇంకా ఫ్యాబ్రిక్ కటింగ్**

మెత్తని డెనిమ్ ఫ్యాబ్రిక్ ని ఓపెన్ చేసి దాని రైట్ సైడ్ రైట్ సైడ్ కి ఉండేలా మడుచుకోవాలి. రాంగ్ సైడ్ మీవైపు ఉండాలి.

ఫ్యాబ్రిక్ మీద ఫ్రంట్ మార్క్ చేసినటెంప్లేట్ని పెట్టాలి. ఫోల్డ్ మీద మార్క్ చేసిన సైడ్ ని ఫ్యాబ్రిక్ మడత మీద పెట్టుకోవాలి. ఫ్యాబ్రిక్ మీద టెంప్లేట్ కదలకుండా ఉండటానికి బీడెడ్ పిన్నులు పెట్టుకోవాలి. ఒక చాక్ పీస్ తీసుకుని ఫ్యాబ్రిక్ మీద టెంప్లేట్ అంచులని ట్రేస్ చేసుకోవాలి. మార్క్ చేసుకున్న తర్వాత టెంప్లేట్ ని తీసేసి పక్కన పెట్టుకోండి. కత్తెర తీసుకుని కట్ చేయటం మొదలుపెడదాం. మార్క్ చేసిన గీత వెంట కట్ చేయాలి. ఇప్పుడు మనకి ఫ్రంట్ పీస్ రెడీ అయ్యింది.

ఇదే విధంగా బ్యాక్ టెంప్లేట్ ని ఫ్యాబ్రిక్ మీద పెట్టుకోవాలి. ఫోల్డ్ మీద సూచించిన సైడ్ ఫ్యాబ్రిక్ మడత మీద ఉండేలా చూసుకోవాలి. ఫ్యాబ్రిక్ కి టెంప్లేట్ కి పిన్నులు పెట్టుకుని చాక్ పీస్ తో టెంప్లేట్ అవుట్ లైన్ ని గీసుకోవాలి. గీసుకున్నాక టెంప్లేట్ పిన్నులు తీసేసి, ఇంక ఆ గీత వెంబడి డ్రెస్ బ్యాక్ పీస్ ని కట్ చేసుకోవాలి.

## స్టెప్ 2 – స్లీవ్స్ ని షోల్డర్స్ కి కుట్టుకోవటం ద్వారా ఫ్రంట్ ఇంకా బ్యాక్ పీసులను జాయిన్ చేసుకోవటం.












ఇందాక మీరు కట్ చేసుకున్న బ్యాక్ ఫ్యాబ్రిక్ ని ఓపెన్ చేసుకుని, రాంగ్ సైడ్ కిందికి ఉండేలా టేబుల్ మీద దాన్ని పరుచుకోండి. ఇది ఫ్యాబ్రిక్ రాంగ్ సైడ్, ఇది ఫ్యాబ్రిక్ రైట్ సైడ్. డ్రెస్ ఫ్రంట్ పీస్ ని బ్యాక్ పీస్ మీద పెట్టుకోవాలి. ఇప్పుడు మనం ఈ రెండిని కలిపి కుట్టబోతున్నాం. ఇక్కడ చూపిస్తున్నట్టుగా రైట్ సైడ్ రైట్ సైడే ఫేస్ చేస్తుండాలి.

ఇప్పుడు మనం షోల్డర్ నుంచి స్లీవ్ వరకు కుట్టబోతున్నాం. రెండు ముక్కలకి బీడెడ్ పిన్నులు పెట్టుకుందాం. పిన్నులు పెట్టిన ఫ్యాబ్రిక్ ని ఉషా జనోమ్ వండర్ స్టిచ్ ప్లస్ దగ్గరకు తీసుకువెళ్దాం. ప్రెస్సర్ ఫూట్ కింద ఒక స్లీవ్ చివర్న పెట్టండి. స్టిచ్ సెలక్టర్ డయల్ ని A కి, స్టిచ్ లెంగ్త్ ని 2.5 కి సెట్ చేసుకోండి. ఇక కుట్టటం మొదలుపెట్టండి. మొదట్లో రివర్స్ కుట్లు వేసుకోవాలి, అప్పుడే కుట్లు బాగా గట్టిగా ఉంటాయి. మొత్తం స్లీవ్ ని కుడుతూ, నెక్ దగ్గరకు వచ్చినప్పుడు ఆపుకోవాలి. అలాగే చివర్లో రివర్స్ కుట్లు వేయాలి.

ఇప్పుడు ఇదే విధంగా ప్రక్రియని అంతా ఇంకో స్లీవ్ కి రిపీట్ చేయాలి. దారం కట్ చేసుకోండి. మీరు కుట్టిన కుట్లు ఈ విధంగా ఉండాలి. అంచుల నుంచి పోగులు రాకుండా ఇప్పుడు కుట్టిన ఫ్యాబ్రిక్ అంచులకి జిగ్ జాగ్ కుట్లు వేసుకోవాలి. ప్రెస్సర్ ఫూట్ కింద స్లీవ్ ని పెట్టి అలైన్ చేసుకోవాలి. స్టిచ్ సెలక్టర్ డయల్ ని C లో, స్టిచ్ లెంగ్త్ ని 1.5 లో పెట్టుకోవాలి. నెక్ దగ్గర్నుంచి స్లీవ్స్ చివరి వరకు అటు నుండి నెక్ వైపు కుట్టటం మొదలుపెట్టండి. జిగ్ జాగ్ కుట్లు వేసేటప్పుడు రివర్స్ కుట్లు వేయాల్సిన అవసరంలేదు. ఒక స్లీవ్ కి జిగ్ జాగ్ చేయటం అవ్వగానే, అలాగే ఇంకో స్లీవ్ కి కూడా జిగ్ జాగ్ చేసుకోవాలి. స్లీవ్ చివరి నుంచి నెక్ వైపుకి కుట్టుకోవాలి. ఏవైనా దారం పోగులు ఉండిపోతే కత్తెరతో కట్ చేసుకోవాలి. మీరు వేసిన కుట్లు ఈవిధంగా ఉండాలి.

## స్టెప్ 3 – నెక్ లైన్ ఫినిషింగ్










నెక్ లైన్ కి చక్కని ఫినిషింగ్ ఇవ్వడం కోసం మనకి బియాస్ స్ట్రిప్స్ కావాలి. కంగారుపడకండి, వాటిని ఎలా కట్ చేయాలో మేము మీకు నేర్పిస్తాం. మిగిలిన ఫ్యాబ్రిక్ ముక్కని తీసుకోండి. ఒక స్కేల్ తీసుకుని ఈ వీడియోలో చూపిస్తున్నట్టుగా అడ్డంగా 45 డిగ్రీల కోణంలో డయాగ్నల్ లైన్ ని తీసుకోండి. కొలత టేప్ తో స్ట్రయిట్ లైన్ గీసున్నామా అని చూసుకోవటానికి అక్కడక్కడా లైన్ నుంచి 1.5 అంగుళాలకి మార్క్ చేసుకోండి. మనకి మూడు బయాస్ స్ట్రిప్స్ కావాలి కాబట్టి, ఒకటి నెక్ కి, ఇంకో రెండు స్లీవ్స్ కి, ఇదే విధంగా ఇంకో రెండుసార్లు చేయాలి. మార్క్ చేసుకోవటం పూర్తవ్వగానే, కత్తెర తీసుకుని ఈ స్ట్రిప్స్ ని కట్ చేసుకోవాలి. ఫ్యాబ్రిక్ పై పొరని మాత్రమే కట్ చేసుకోవాలి. ఇప్పుడు బియాస్ స్ట్రిప్స్ సిద్ధమైపోయాయి.











స్ట్రిప్ ఇంకా డ్రెస్ ని మెషిన్ దగ్గరకు తీసుకువెళ్లండి. నెక్ లైన్ ఫినిషింగ్ కోసం, వీడియోలో చూపిస్తున్నట్టుగా స్ట్రిప్ రైట్ సైడ్ షోల్డర్ రాంగ్ సైడ్ వైపు పెట్టుకోవాలి. ఫ్యాబ్రిక్ ని ప్రెస్సర్ ఫూట్ కింద పెట్టుకోండి. స్టిచ్ సెలక్టర్ డయల్ ని A లో,ను, స్టిచ్ లెంగ్త్ ని 2.5 లోనూ పెట్టుకోవాలి. నెక్ కి దాదాపు చివరి వరకు కుట్టుకోవాలి. స్టార్ట్ పాయింట్ కి కొంచెం ముందు కుట్టటం ఆపాలి. ఫ్యాబ్రిక్ ని తీసి, షోల్డర్ జాయింట్ దగ్గర స్ట్రిప్ సైడ్స్ ని అలైన్ చేసుకుని, జాయింట్ కదలకుండా కుట్టుపేయాలి. కత్తెరతో మిగిలిపోయిన స్ట్రిప్ ని ట్రిమ్ చేసుకోవాలి. ఇప్పుడు ఇంతకుముందు మీరు వదిలేసిన గ్యాప్ ని కుట్టాలి, అందుకని బియాస్ స్ట్రిప్ ని పూర్తిగా నెక్ లైన్ కి ఎటాచ్ చేయాలి.

తరువాతి భాగం మీద కొంచెం దృష్టిపెట్టాలి. బియాస్ ని కుడివైపు పావు అంగుళం లోపలికి మడిచి, ఆ తర్వాత సీమ్ అలొవెన్స్ మీద ఇంకోసారి మడుచుకోవాలి. ఫ్యాబ్రిక్ కి కుడివైపు నుండి అంచు ని కుట్టాలి, మడత కదలకుండా ఉంటుంది. చక్కని ఫినిష్ కోసం ఏవైనా దారాలు మిగిలిపోతే కట్ చేసుకోవాలి.

చూసారా నెక్ ఈ విధంగా ఉండాలి.










### స్టెప్ 4 – సైడ్ సీమ్ ఫినిషింగ్

సైడ్ సీమ్ ని పూర్తి చేయటానికి మనం స్లీవ్ హెమ్ దగ్గర్నుంచి మొదలుపెట్టి డ్రెస్ కింది వరకు కుట్టాలి. ప్రెస్సర్ ఫూట్ కింద స్లీవ్ ఓపెన్ ఎండ్ ని పెట్టి పొడవు కుట్టు వేయటం మొదలుపెట్టండి. ఆమ్ హోల్ దగ్గరకు వచ్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి, అప్పుడే మీకు చక్కని కుట్టు వస్తుంది. కిందికి వచ్చినప్పుడు మిగిలిన దారాన్ని కట్ చేసుకోండి. ఫినిషింగ్ టచ్ ఇవ్వాలి, కాబట్టి ఇప్పుడు అంచుకి జిగ్ జాగ్ కుట్టు వేయాలి. స్లీవ్ ని ప్రెస్సర్ ఫూట్ కింద పెట్టుకుని, స్టిచ్ సెలక్టర్ డయల్ ని C కి , స్టిచ్ లెంగ్త్ ని 1.5కి సెట్ చేసుకోవాలి. స్లీవ్ దగ్గర్నుంచి డ్రెస్ బాటమ్ వరకు జిగ్ జాగ్ చేసుకోవాలి. జిగ్ జాగ్ చేయటం అయిపోయాక, ఆ కుట్లు ఈ విధంగా ఉండాలి. ఆమ్ కింద కొన్ని స్లాషెస్ ఇవ్వాలి. సీమ్ పీక్కురాక్కుండా అలా చేసుకోవాలి.

ఈ మొత్తం కుట్టు ప్రక్రియని రిపీట్ చేసుకోవాలి, డ్రెస్ ఇంకో స్లీవ్ కి జిగ్ జాగ్ చేసిన తర్వాత ఆ ఆమ్ హోల్ కి కూడా స్లాషెస్ పెట్టుకోవాలి.



















## స్టెప్ 5 స్లీవ్ హెమ్ పూర్తి చేయటం

స్లీవ్స్ కి అదనంగా రెండు బియాస్ స్ట్రిప్స్ కావాలని చెప్పాంకదా! ఇప్పుడు వాటిల్లో ఒక బియాస్ స్ట్రిప్ ని తీసుకుని స్లీవ్ అంచు మీద పెట్టుకోండి. బియాస్ స్ట్రిప్ రైట్ సైడ్ డ్రెస్ రాంగ్ సైడ్ ఫేసింగ్ లోనే ఉండాలి. సర్క్యులర్ సీమ్స్ ని సులభంగా కుట్టటానికి మెషిన్ యాక్సెసరీ బాక్స్ ని తీసేయండి. ప్రెస్సర్ ఫూట్ కింద ఫ్యాబ్రిక్ ని పెట్టి పొడవు చేసుకోండి. స్టిచ్ సెలక్టర్ డయల్ ని బారు కుట్టుకి, స్టిచ్ లెంగ్త్ ని 2.5 కి సెట్ చేసుకోండి. ఇక కుట్టటం మొదలుపెట్టండి. దాదాపు చివరికి స్లీవ్ అంతా కుట్టుకోవాలి. ఇప్పుడు నెక్ కి చేసినట్టుగానే, ఒక అంగుళం ఉన్న అదనపు బియాస్ స్ట్రిప్ ని తీసుకుని ఈ వీడియోలో చూపించినట్టుగా దానిమీద బారు కుట్టు కుట్టాలి. దారం ఏదైనా మిగిలితే కత్తెరతో కట్ చేసుకోండి. ఇప్పుడు స్లీవ్స్ ని రైట్ సైడ్ కి తిప్పుకోండి. బియాస్ స్ట్రిప్ ని పావు అంగుళం మడుచుకుని మళ్ళీ సీమ్ లైన్ మీద కుట్లు వేయాలి. పాదం కింద స్లీవ్ ని పెట్టి, స్లీవ్ అంచుల మొత్తం బారు కుట్టు వేయాలి. స్లీవ్స్ కుట్టటం అయ్యాక ఏవైనా దారాలు మిగిలితే కట్ చేసుకోండి. కుట్టిన తర్వాత స్లీవ్ ఈ విధంగా ఉండాలి. ఇదే విధంగా ఇంకో స్లీవ్ ని కూడా కుట్టుకోవాలి.

## స్టెప్ 6 – బాటమ్ హెమ్ పూర్తి చేయటం

ఇది చాలా తేలికైనది. డ్రెస్ బాటమ్ ని అర అంగుళం చొప్పున ఈ వీడియోలో చూపిస్తున్నట్టు రెండుసార్లు మడుచుకోవాలి. ఇప్పుడు డ్రెస్ పొడవు మడత మొత్తానికి బారు కుట్టు వేయాలి. బాటమ్ హెమ్ లైన్ పూర్తైంది. మీరు విజయవంతంగా టెంట్ డ్రెస్ మొత్తం ప్రక్రియని పూర్తి చేసారు. మీకు మీరే మీ వెన్ను తట్టుకోండి.

ఈ డ్రెస్ కి మరిన్ని సొగసులు అలంకరించటం ఎప్పుడూ గొప్ప ఆప్షనే అవుతుంది. ఇప్పుడు మార్కెట్లో ఎన్నో రిబ్బన్లు, సెక్విన్స్ అందుబాటులో ఉన్నాయి, వాటితో మీరు మరింత సృజనాత్మకంగా చేసుకోవచ్చు. మీ టెంట్ డ్రెస్ ని మెరుగుపర్చుకోవటానికి ఉషా జనోమ్ రిబ్బన్ సెక్విన్ ఫూట్ ని ఉపయోగించుకోవచ్చు. ఈ ఫూట్ ని ఉపయోగించుకోవటం ఎలాగో వివరంగా తెలుసుకోవటానికి మా వెబ్ సైట్ www.ushasew.com ని సందర్శించి దీని గురించిన టుటోరియల్ ని చూడండి.

మీరు కుట్టిన దాన్ని చూస్తే మీకే గర్వంగా ఉందికదా. దీన్ని ఒక పిక్చర్ తీసి, మీఫ్రెండ్స్ కి షేర్ చేయండి లేదంటే మీ సోషల్ మీడియా అకౌంట్ లో అప్ లోడ్ చేయండి. అలాగే ఎన్నో విధాలుగా మీరు ఈ టెంట్ డ్రెస్ ని మెరుగుపర్చవచ్చు, అలంకరించవచ్చు కూడా.